నేడు జరిగే బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి : కవితా ప్రసాద్

శంషాబాద్ ఏప్రిల్15,ప్రభాతవార్త :
శంషాబాద్ పురపాలక సంఘం బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి చేవెళ్ల ప్రసాద్ మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ కవితా ప్రసాద్ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.ఆదివారం ఉదయం 10 గంటలకు శంషాబాద్ పట్టణంలోని వైఎన్ఆర్ గార్డెన్‌లో జరిగే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తెలిపారు.మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా,తదితరులు హాజరుకానున్నారని నాయకులు కార్యకర్తలు,సకాలంలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

నందిగామలో లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

నందిగామ ఏప్రిల్15,ప్రభాతవార్త :
మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు.శనివారం నందిగామ మండల కేంద్రంలోని హైస్కూల్ సమావేశ ప్రాంగణంలో షాదీముబారాక్,కల్యాణలక్ష్మీ చెక్కులతో పాటు ముస్లింలకు రంజాన్ కానుకలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కెసిఆర్ ముస్లిం సోదరులకు షాదీముబారాక్,మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు రంజాన్ కానుకగా దుస్తుల పంపిణీ లాంటి అనేక పథకాలను అందిస్తున్నారని చెప్పారు.నిరుపేద ముస్లిం ఆడబిడ్డ వివాహం కోసం షాదీఖానా,షాపింగ్ కాంప్లేక్ నిర్మిస్తున్నారన్నారు.గత ప్రభుత్వాలు ముస్లింలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసేవారన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్,ఎంపిపి ఎం.ప్రియాంక,మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్,ఇంచార్జీ తహసీల్దార్ రాములు,ఆర్ఐలు రోజా,శ్రీనివాస్,షాద్‌నగర్ మాజీ ఎఎంసి చైర్మన్ నారాయణ రెడ్డి,సర్పంచ్‌లు ఎనుగొండ రమేష్ గౌడ్,జెట్ట కుమార్,జె.కే నర్సింలు, స్వామి, గోవింద్,అశోక్,ఎంపిటిసిలు చంద్రాపాల్ రెడ్డి,దేపల్లే కుమార్ గౌడ్,చెగూరు మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎం.విఠల్,బండి రాజు,బుయ్యనీ విరేందర్ గౌడ్,నందిగామ ఉప సర్పంచ్ మేక్కొండ కుమార్ గౌడ్, ఎండి బేగ్ ,ఎఎంసి చైర్మన్ జాంగారి రాములు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాల పంపిణీ

వికారాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశా ఽసారము మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ద్వారా 2022-23 సంవత్సరమునకు గాను దివ్యాంగులు, శారీరక వైకల్యం గల వారికి ఉచితంగా ఉపకరణాలను పంపిణీ చేయనున్నట్లు డీడబ్ల్యూఓ లలితకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులు ఇంటర్మీడియట్, ఆపై ఉన్నత చదువులు చదువుతున్న అర్హులైన దివ్యాంగ విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారు సంబంధిత వెబ్‌సైట్ నందు 11వ తేదీ నుంచి 25వ తేదీ లోపు సంబంధిత ధ్రువ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు జిల్లా ఎంపిక కమిటీ పరిశీలించి అర్హత గల దివ్యాంగులైన విద్యార్థులు ఎంపిక చేసి సదరు జాబితాను ఉన్నత కార్యాలయమునకు పంపించనున్నట్లు పేర్కొన్నారు. తదనంతరం నియమ నిబంధనలు ప్రకారం అర్హులైన దివ్యాంగులకు, దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణములఽ ఉచితముగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వికారాబాద్ జిల్లాకు రెట్రో ఫిట్టెడ్ మోటర్ వెహికల్స్ 10, బ్యాటరీ వీల్ చైర్స్ 8, లాప్టాప్స్ 5, డైజీ ప్లేయర్స్ 1, 4జి స్మార్ట్ ఫోన్స్ 13, బై సైకిల్స్ 19, వీల్ చైర్స్ 3, కర్రలు 37, హియరింగ్ ఎయిడ్స్ 11, వాకింగ్ స్టిక్స్ 15, స్మార్ట్ కేన్స్ 3, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ 8, సహాయ పరికరాలు మొత్తం 135 మంజూరు అయ్యాయని తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఇతర వివరాలకై జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించవచ్చని సూచించారు.

ఘనంగా చీర్యాల లక్ష్మీనృసింహస్వామికి శ్రీ సుదర్శన నారసింహ యాగం

లక్ష్మీనృసింహ్మస్వామి సుదర్శన హోమంలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ తమిళిసై

స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకువస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్ర చామకూర మల్లారెడ్డి

కీసర,ఏప్రిల్15,ప్రభాతవార్తః
శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ్మస్వామి పంచదశ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో శనివారం శ్రీ సుదర్శన నారసింహ్మ యాగం ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ దంపతులు ఘనంగా నిర్వహించారు.ఆలయంలో ఉదయం 5 గంటల నుండి 8 గంటల వరకు నిత్యవిధ కార్యక్రమాలు,బాలభోగము,శ్రీ స్వామివారి నవకలశ అభిషేకం,ఉయదం 9 గంటల నుండి 12 గంటల వరకు విష్వక్సేన పూజ పుణ్యాహవచనము,రక్షాబంధనము,అఖండ జ్యోతి స్థాపన,అంకురార్పణ,అగ్ని ప్రతిష్ట,మాధ్యాహ్నికారాధన, మహా నివేదన,శాత్తుమొత్తై తీర్థ ప్రసాద వినియోగం,సాయంత్రం నుండి సామూహిక విష్ణు సహస్రనామ పారాయణము, సాయమారాధన, దివ్య ప్రబంద పారాయణము,సాయంత్రం 7.30 నుండి యజ్ఞ పూజా కార్యక్రమాలు,నిత్య పూర్ణాహుతి,ఆరాధన,దివ్య ప్రబంధ పారాయణము,నివేదన,మంత్ర పుష్పము శాత్తుమొత్తై,మంగళా శాసనము,తీర్థ ప్రసాద గోష్టి తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి.ఆలయ ఆవరణలో సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

శ్రీ లక్ష్మీనృసింహ్మ స్వామి సేవలో ప్రముఖులుః
చీర్యాల లక్ష్మీనృసింహ్మ స్వామి పంచదశ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి పంచదశ వార్షిక బ్రహ్మోత్సవాల పూజా కార్యక్రమాలు ప్రారంభించారు, ముందుగా మంత్రి మల్లారెడ్డికి ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసైకి ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం లక్ష్మీనృసింహ్మస్వామ సుదర్శన హోమంలో పాల్గొన్నారు.అనంతరం స్వామివారి శేష వస్త్రాలు,తీర్థ ప్రసాదం ఆలు,స్వామివారి చిత్ర పటంతో ఘనంగా సన్మానించారు. ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి,మాజీ మంత్రి బాబుమోహన్, ప్రముఖ సిని నటుడు అజయ్,మేడ్చల్ జిల్లా మాజీ కలెక్టర్ ఎంవి రెడ్డి తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మల్లారపు ఇందిర,ఆలయ ఫౌండర్ ట్రస్టీ మల్లారపు శ్రీహరిగౌడ్,సర్పంచ్‌లు తుంగ ధర్మేందర్,నాయకపు మాధురి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సింగారం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు నాణ్యతగా చేపట్టాలి
-ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కడ్తాల్,ఏప్రిల్ 15 ప్రభాతవార్త :
కడ్తాల్ మండల పరిధిలోని సలార్పుర్ గ్రామంలో శనివారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,జడ్పీటిసి దశరథ్‌నాయక్, సింగిల్ విండోఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, స్థానిక సర్పంచ్ విజయలక్ష్మి శంకర్ నాయక్‌లతో కలిసి సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కెసిఆర్ ప్రభుత్వం అహర్నిశలు పని చేస్తుందని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో రైతు కో ఆర్డినేటర్ జోగు వీరయ్య, ఎంపిటిసి సభ్యుడు ప్రియ రమేష్, లచ్చిరామ్ నాయక్, మాజీ ఎంపిపి సువాలి పంతునాయక్, మాజీ ఎంపిటిసి సాయిలు, వార్డు సభ్యులు బాబా, జగన్, శంకర్, శ్రీను, దాక్య, రాజు, నాయకులు పకీర, పాండు, శ్రీను, జైపాల్, పాపయ్య, పత్య, చందు, మోహన్, కుమార్, శ్రీధర్, నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటిన సినిమా బలగం

కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న బలగం బృందం

కీసర,ఏప్రిల్15,ప్రభాతవార్తః
తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాల విశిష్టతను ప్రపంచానికి చాటిన ఘనత బలగం సినిమాకు మాత్రమే దక్కుతుందని టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి అన్నారు.శనివారం కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామిని బలగం సినిమా 7 మందితో కూడుకున్న బృందం దర్శించుకున్నారు.ఆలయ చైర్మన్ తటాకం రమేష్ శర్మ బలగం సినిమా బృందంను ఘనంగా సన్మానించారు.అనంతరం సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ బలగం బలగం సినిమా మనసుకు హత్తుకునేలా ఉందని,ప్రతి మనిషిలో ఉండే భావోద్వేగాలను హృదంగా తెరకెక్కించారని,నేటి సమాజంలో డబ్బుకు ఇచ్చిన ప్రాధాన్యత మానవ సంబందాలకు ఇవ్వడం లేదని అన్నారు.ఇటువంటి మంచి ప్రయత్నం చేసిన బలగం సినిమా దర్శక నిర్మాతలను అభినందించారు.ఈ సినిమాలో నటీనటులు సాంకేతిక నిపుణులు ప్రాణం పెట్టి పని చేశారని,సినిమా నటీనటులను సన్మానించి గౌరవవించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ఖాళీల భర్తీకి పరీక్ష : ప్రిన్సిపాల్ శ్రీనివాస్ శర్మ

మొయినాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలోని 2023-24 సంవత్సరానికి ఆయా తరగతులలో ఉన్న ఖాలీలను పూర్తిచేయడానికి నిర్వహిస్తున్న పరీక్షకు వికారాబాద్ మహిళ కళశాలలో సెంటర్ టిఎస్‌డబ్లూఆర్‌డిసి, వికారాబాద్‌లో పరీక్షా కేంద్రంలోని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు కళశాల ప్రిన్సిపాల్ డా.కె శ్రీనివాస్ శర్మ తెలిపారు, శనివారం ఆయన వార్త పత్రికతో మాట్లాడుతూ తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళశాల టిఎస్‌డబ్లూఆర్‌డిసిడబ్లూ వికారాబాద్, ప్రస్తుత స్థలం మండలంలోని చేవెళ్ల రోడ్డు, ఎత్బార్‌పల్లి, తోల్కట్ట రెవెన్యూలో గల ఎస్‌వి, గ్రూప్ ఆఫ్ ఇన్స్‌ట్యూషన్‌లో నిర్వహించబడుతున్నదని, ఈ విషయం పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు, తల్లిదండ్రులు పరీక్షా కేంద్రం యొక్క అడ్రస్‌ను గమనించాలని ప్రిన్సిపాల్ శర్మ ఓ ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆర్‌సిఒ డా.శారద మాట్లాడుతూ విద్యార్థులు హాల్ టిక్కెట్లను విధిగా వెంట తెచ్చుకోవాలని ఏమైన పొరపాటుగా ప్రచురించబడి ఉంటే సవరించడానికి వీలుగా అందుకు సంబంధించి సర్టిఫికెట్లను తెచ్చుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు, విద్యార్దులు పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందే చేరుకోవాలని ఆలస్యంగా వచ్చిన విద్యార్దులు అనుమతించబడరని ఆర్‌సివో తెలిపారు, కాగా ఓఆర్ సమాధాన పత్రం లోని వృత్తాలను బ్లూ, లేదా బ్లాక్‌బాల్ పాయింట్ పెన్‌తో మాత్రమే పూరించాలని ఒక ప్రశ్న కు ఒక వృత్తాన్ని మాత్రమే నింపాలని అంతకు మిచంఇ నింపితే అట్టి జవాబులకు మార్కేఉల ఇవ్వబడవలని ఆర్ఇసివవో తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యం : ఎమ్మెల్సీ రమణ

యాచారం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త
దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అన్ని విధాల అభివృద్ధికి కృషి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ మూడోసారి విజయం సాధించడం తథ్యమని ఎమ్మెల్సీ ఎల్. రమణ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు దేశవ్యాప్తంగా ఆదరణ లభిస్తుందన్నారు. దీనిని జీర్ణించుకోలేని బిజెపి, కాంగ్రెస్‌లు కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు. ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా మూడోసారి బిజెపి విజయం ఖాయమని జోస్యం చెప్పారు. అనేక సంక్షేమ పథకాలతో పాటు స్వంత స్థలం ఉన్న పేదలకు గృహలక్ష్మి పథకం కింద రూ. 3 లక్షలు ఇచ్చే కార్యక్రమం ప్రభుత్వం చేపడుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను, పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్టీ కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎల్. రమణ

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఫార్మాసిటీలోని ఏడు కిలోమీటర్ల పరిధిలో బఫర్ జోన్ ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ ప్రాంతంలో బొక్కల కంపెనీని మూసివేయించామని, మైనింగ్ జోన్‌ను అడ్డుకున్నామన్నారు. అనుమతులు లేకుండా నిరాకరించేటట్లు చేస్తామన్నారు. మలీ ్కజ్‌గూడలో ఉన్న పాస్‌బుక్‌ల సమస్యల త్వరలో పరిష్కారం అవుతుందన్నారు. యాచారం గ్రామస్తులకు మైనార్టీ స్మశానవాటిక కోసం రెండు ఎకరాల భూమిని కేటాయిస్తూ త్వరలో మంజూరుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ విజయం సాధించి మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు కేవలం ఉనికి కోసం కుట్రలు, కుతంత్రాలు పన్నుతూ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నాయని, వాటిని ఎప్పటికప్పుడు తిప్పికొట్టాల్సిన భాద్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ముందుగా మండల కేంద్రంలోని సాగర్ రహదారిపై బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరాస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ రాజునాయక్, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి మల్లేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు కంబాలపల్లి ఉదయశ్రీ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, సర్పంచ్‌లు సంతోష, బండమీది కృష్ణ, విజయలక్ష్మి, అరుణమ్మ, పాండురంగారెడ్డి, నాయిని నరసింహారెడ్డి, ఎంపిటిసిలు శారద శంకర్, ఇశ్రాత్‌బేగం సుభాని, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తలారి మల్లేష్, శంకర్ నాయక్, పీఎసీఎస్ డైరెక్టర్లు మక్కపల్లి స్వరూపా శ్రీనివాస్, మద్దెల శశికళ, టిఆర్ఎస్ నాయకులు కాజు మహ్మద్, మండలి గోపాల్, వెంకటేష్, కొండాపురం శ్రీశైలం, సంగెం రాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ భావిగి భద్రేశ్వర జాతర ఉత్సవాలు

కలుశ పూజలో పాల్గొన్న భక్తులు

తాండూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :
తాండూరులోని శ్రీ భావిగి భద్రేశ్వర జాతర ఉత్సవాలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా నిర్వహించనున్న స్వామివారి రథోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలను పురస్కరించుకుని ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రత్యేక కమిటి ఆద్వర్యంలో భారీగా ఏర్పాట్లు చేశారు. రథోత్సవ వేడుకల్లో భాగంగా గత వారం రోజులుగా ప్రత్యేక నిపుణులు తయారుచేసిన 54 అడుగుల భద్రేశ్వరుడి రథాన్ని శనివారం ఉదయం నుంచి సర్వాంగసుందరంగా అలంకరించారు. రథంపైకి సాయంత్రం కలుశాన్ని వేదపండితుల మంత్రోచ్చారణ మధ్య ఎక్కించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కలుశంను రథం వద్దకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో, పట్టణ ప్రముఖులు, వీరశైవ సమాజం ప్రతినిధులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. మరోవైపు అర్ధరాత్రి 12.30గంటలకు ప్రారంభమయ్యే రథోత్సవ వేడుకలకు నిర్వాహకులు భారీగా ఏర్పాట్లు చేశారు. రథోత్సవ వేడుకల్లో భాగంగా రథంముందు పూర్ణకుంభం పోసి ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చరణల మద్య మహా హారతి కార్యక్రమం నిర్వహించి రథాన్ని ముందుకు లాగుతారు. ఈ పూజా కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నేతలు, వీరశైవ సమాజం పెద్దలు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొంటారు. రథోత్సవాన్ని తిలకించి, స్వామి వారిని దర్శించుకునేందుకు తాండూరు పట్టణంతో పాటు, వివిద ప్రాంతాలనుంచి భక్తులు భారీగా తరలి వస్తారు. రథోత్సవ వేడుకలకు నిర్వాహకులు భారీగా ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా మున్సిపల్ అధికారులు కూడ చర్యలు తీసుకున్నారు. అదేవిదంగా జాతరకు వచ్చే భక్తులకు దాహర్తిని తీర్చేందుకు పలు స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. జాతర ఉత్సవాలను పురస్కరించుకుని పోలీసు శాఖ భారీ భద్రతా ఏర్పాట్లు చేసింది. భద్రేశ్వర ఆలయం పరిసర ప్రాంతాల్లో పెద్దఎత్తున ప్రత్యేక బలగాలను మొహరించారు. ఆలయ ప్రాంతంలో ట్రాఫిక్ రాకపోకలను పూర్తిగా దారి మళ్ళించారు. అలయ పరిసరాల్లో సిసి కెమెరాలతో నిఘాను ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు జాతర ఉత్సవాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ ఆద్వర్యంలో పట్టణ, రూరల్ సిఐలు రాజేందర్‌రెడ్డి, రాంబాబులు బందోబస్తు నిర్వహించారు.

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న శుభప్రద్ పటేల్

అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన శుభప్రద్ పటేల్ :
తాండూరు పట్టణంలోని శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటున్నారు. శనివారం రాష్ట్ర బిసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ భద్రేశ్వర దేవాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శుభప్రద్ పటేల్‌ను ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. భద్రేశ్వరుని ఆశీస్సులు తాండూరు ప్రాంత ప్రజలకు ఎల్లవేళల ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, ఆయల ఈఓ శేఖర్‌గౌడ్, ఆలయ చైర్మన్ బంటారం సుధాకర్, వీరశైవ సమాజం అధ్యక్షులు పటేల్ శ్రీశైలం, వీరశైవ సమాజం, వీరశైవ యువదళ్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అడకత్తెరలో పోక పచ్చలా అధికారుల పరిస్థితి..?
-రంజాన్ కానుకల పంపిణీలో ప్రోటోకాల్ రచ్చ
-నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల

వికారాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:
అనకత్తిలో పోక పచ్చలా అధికారుల పరిస్థితి తయారైంది. స్థానిక బీఆర్ఎస్ పార్టీలో వర్గ విభేధాలు ఉన్నవన్నది బహిరంగ రహస్యమే. అధికారులు ఓ వర్గం వారి మాట వింటే..మరో వర్గం వారితో మొట్టికాయలు తప్పడం లేదు. దీంతో అధికారులు ఎవరి మాట వినాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఇలాంటి ఘటన శనివారం దర్శనమిచ్చింది. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని వికారాబాద్ మండల, పట్టణ పరిధిలోని ముస్లీం సోదరులకు రంజాన్ కానుకలు పంపిణీ చేసేందుకు పట్టణంలోని క్లబ్ ఫంక్షన్ హాల్లో స్థానిక తహసీల్దార్ అధికారికంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల, ఎంపీపీ చంద్రకళను అధికారులు ఆహ్వానించారు. ఇంతవరకు బాగానే ఉంది. సమావేశం వేదికపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, వైస్ చైర్మన్ శంషాద్‌బేగం, ఎంపీపీ చంద్రకళ ఫోటోలు కనిపించలేదు. సమావేశానికి వచ్చిన మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల ఫ్లెక్సీలో తమ ఫోటోలు పెట్టకుండా అవమానిస్తున్నారని, పట్టణ, మండల ప్రథమ పౌరులమైన తమ ఫోటోలు ఎందుకు పెట్టలేదంటూ తహసీల్దార్ వహేదా ఖాతూమ్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు చెబితే తమ ఫోటోలు పెట్టలేదని అధికారులపై మండిపడ్డారు. అంతటితో ఆగకుండా సమావేశంలో నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. సమావేశానికి అప్పుడే వచ్చిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ విషయాన్ని గమనించి ప్రోటోకాల్ లేని ఫ్లెక్సీని తొలగించి సమావేశం కొనసాగించారు. చైర్‌పర్సన్ వర్గం తహసీల్దార్‌పై మండిపడటంతో పాటు, ఎమ్మెల్యే సైతం తహసీల్దార్‌పై మండిపడటంతో అనకత్తిలో పోక పచ్చలా అధికా రుల పరిస్థితి తయారైందని తహసీల్దార్ వాహెదా ఖాతూమ్ పెదవి విరిచారు. ఈ సంఘటనతో మరోసారి పార్టీ విబేధాలు తారాస్థాయికి చేరాయంటూ సభికులు చర్చించుకున్నారు.

రంజాన్ కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆనంద్, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

ఆటో,బైక్ ఢీ...ఇరువురికి తీవ్ర గాయాలు

కొడంగల్,ఏప్రిల్ 15ప్రభాతవార్త : ఎదురెదురుగా వస్తున్న ఆటో,బైక్ ఢీకొన్న సంఘటనలో ఇరువురికి తీవ్ర గాయాలైన ఘటన శనివారం హైద్రాబాద్-బిజాపూర్ జాతీయ రహదారి అంగడిరైచూర్ స్టేజీ సమీపంలో చోటుచేసుకుంది.సంఘటనకు సంభందించి పోలీసుల కథనం మేరకు..కొడంగల్ నుంచి టేకుల్‌కోడ్‌కు వెళ్తున్న ఆటో అదేసమయంలో కర్నాటక వైపు నుంచి వస్తున్న బుల్లెట్ బైక్ అంగడి రైచూర్ స్టేజీ సమీపంలో ఢీకొన్నాయి.సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న టేకుల్‌కోడ్ గ్రామానికి చెందిన మంగల

మెట్లకుంటకు యధావిధిగా బస్సు నడపాలి

-ఎస్‌టీఐ చందులాల్‌కు గ్రామస్థుల వినతి

తాండూర్ డిపోఎస్‌టిఐ చందులాల్‌కు వినతిపత్రం అందిస్తున్న మెట్లకుంట గ్రామస్థులు

బొంరాస్‌పేట్,ఏప్రిల్ 15ప్రభాతవార్త

తాండూర్ డిపో నుంచి మెట్లకకుంట గ్రామానికి నడిపే ఆర్టీసీ బస్సును యధావిధిగా సమయంలో నడపాలని గ్రామస్థులు శనివారం ఎస్‌టిఐ చందులాల్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బాబయ్య నాయుడు మాట్లాడుతూ... 1995 నుంచి మెట్లకుంట గ్రామానికి ఆర్టీసీ బస్సు రోజుకు 4 సమయాల్లో నడిపేవారని ఈ మద్య కాలంలో కేవలం 1 పూట మాత్రమే బస్సును నడుపుతుండడంతో గ్రామ ప్రజలతో పాటు బొంరాస్‌పేట్,బురాన్‌పూర్,ముద్దాయిపేట్ గ్రామాల ప్రజల రాపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుందని వాపోయారు.గతంలో ఉదయం నుంచి రాత్రి వరకు గ్రామానికి నాలుగు సమయాల్లో బస్సును నడుపుతు రాత్రి గ్రామంలోనే నైటాహాల్ట్ ఉండేదని అన్నారు.తాండూర్ నుంచి ముంబైకి రైలు సౌకర్యం ఉన్నందున చాలా మంది ప్రజలు బస్సును వినియోగించుకుంటారని కావున డిపో మేనేజర్ మెట్లకుంట గ్రామానికి యధావిధిగా ఆర్టీసీ బస్సును నడిపేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో మెట్లకుంట గ్రామ సర్పంచ్ నారాయణ,గొల్ల దశరత్,గొల్ల శ్యామయ్య,అమీర్,కావలి సత్యయ్య,అంపల్లి అంజిలయ్య,మల్లేష్,బొంపల్లి శాంతయ్య,పోలేపల్లి నారాయణ, హన్మయ్య, కిష్ణయ్య,రాములు,మంగలి అలం తదితరులు పాల్గొన్నారు.

పురాతన మెట్లబావికి మరమ్మతులు చేపట్టాలి

పురాతన మెట్ల బావిని పరిశీలిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్,కమిషనర్

కొడంగల్,ఏప్రిల్ 15ప్రభాతవార్త

కొడంగల్ పట్టణ శివారులోని గాడిబాయి శివాలయం సమీపంలో ఉన్న పురాతన బావి వందల సంవత్సరాల చరిత్ర కలిగిన మెట్ల బావికి మరమ్మతులు చేపట్టాలని మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్ కోరారు. శనివారం మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డితో కలిసి వెళ్ళి పురాతన మెట్ల బావిని పరిశీలించారు.గాడిబాయి శివాలయం దగ్గర ఉన్న ఈ బావికి ఎంతో చరిత్ర ఉందని కౌన్సిలర్ పేర్కొన్నారు.బావి లోపల మరో 9 బావులు ఉన్నాయని తెలిపారు.అన్ని కలాల్లోను నీటితో నిండుగా ఉంటుందన్నారు.పురావస్తు శాఖ అధికారులు బావిని పరిశీలించి ఈ ప్రాంత చరి త్రకు నిజాలు వెల్లడించాలని కోరారు.బావిని పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయాలని చుట్టూ ఉన్న చెత్తను తొలగించాలని కోరారు.నీటిని శుద్ధి చేస్తే కొడంగల్ పట్టణ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ఈ మేరకు రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులకు మున్సిపల్ తరపున లేఖ రాయాలని కమీషనర్‌ను కోరారు.

మైనార్టీల పట్ల వివక్ష చూపడం తగదు

విలేకరులతో మాట్లాడుతున్న పట్టణ మాజీ ఉపసర్పంచ్

కొడంగల్,ఏప్రిల్ 15ప్రభాతవార్త

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధిదోతో పాటు అన్ని వర్గాల పండుగలకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం మైనార్టీలకు అతిపెద్ద పండుగ రంజాన్‌కు ఇఫ్తార్ విందుకు కేవలం రూ.1లక్ష అందిస్తు వివక్ష చూపడం తగదని ప్రభుత్వం అందిస్తున్న డబ్బులు ఏమాత్రం సరిపోవని పట్టణ మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం.గౌసన్ అన్నారు.శనివారం ఆయన స్థానిక మక్కా మసీదులో ముస్లీం మతపెద్దలతో కలిసి విలేకరులతో మాట్లాడారు.రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఇఫ్తార్ పార్టీ కోసం ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ అందిస్తున్న రూ.1లక్ష సరిపోవడం లేదన్నారు.రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు భగ్గు మంటుండడంతో రూ.1లక్షతో ఇఫ్తార్ పార్టీ కార్యక్రమాన్ని ఎలా నిర్వహించేది అని ప్రశ్నించారు.ఈ సారి ఇఫ్తార్ విందుకు అదనంగా డబ్బులు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.సమావేశంలో మైనార్టీ,ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

పూడూర్ ఆదర్శ రైతు సేవా సహకార సంఘం చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం



అవిశ్వాస పత్రాన్ని అందజేస్తున్న సంఘం సభ్యులు

మేడ్చల్, ఏప్రిల్ 15. ప్రభాతవార్త ః పూడూర్ ఆదర్శ రైతు సేవా సహకార సంగం చైర్మన్ సుధాకర్‌రెడ్డిపై సంఘం పాలక వర్గ సభ్యులు అవిశ్వాస తీర్మాణం పెట్టారు. సంఘంలోని 13 మంది ఉండగా అందులో 10 మంది సభ్యులు శనివారం అవిశ్వాస తీర్మాణం పత్రాన్ని డిసివో శ్రీనివాస్ రావుకు అందజేశారు. రైతు అభివృద్ధికి సహకరించడం లేని చైర్మన్‌ను వెంటనే తొలగించాలని వారు తీర్మాణ పత్రంలో పేర్కొన్నారు. పదవిని అడ్డం పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ వివిద అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. అవిశ్వాసం పెట్టిన వారిలో సంఘం ఉపాధ్యక్షుడు శ్యాంలాల్, డైరెక్టర్లు మాలోత్ రవి, వీరేందర్ గౌడ్, చిన్న మల్లేష్, శ్రీశైలం, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సత్తమ్మ, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాతకక్షలతో వ్యక్తిపై హత్యాయత్నం

-ఇరువురి రిమాండ్

కొడంగల్,ఏప్రిల్ 15ప్రభాతవార్త

మండల పరిధిలోని పాటిమీదిపల్లి గ్రామంలో పాతకక్షలతో ఓ వ్యక్తిపై గొడ్డళ్ళు,కర్రలతో దాడితో హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది.సంఘటనకు సంభందించి ఎస్సై రవిగౌడ్ కథనం మేరకు.. గ్రామానికి చెందిన పోసగాళ్ళ అశోక్(36) శుక్రవారం రాత్రి అదే గ్రామానికి చెందిన హస్నాబాద్ శ్రీనివాస్,పోసగాళ్ళ నర్సిములు ఇరువురు పాతకక్షలు మనస్సులో పెట్టుకొని గొడ్డళ్ళు,కర్రలతో నరికి కొట్టి చంపడానికి ప్రయత్నించారని తెలిపారు.సంఘటనలో తీవ్రగాయాలైన అశోక్ పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌కు తరలించడం జరిగిందన్నారు.సంఘటనపై బాధితుడు అశోక్ భార్య సావిత్రమ్మ ఫిర్యాదు మేరకు శ్రీనివాస్,నర్సిములుపై హత్యాయత్నం కేసు నమోదు చేసి శనివారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ఘట్‌కేసర్‌లో బండి సంజయ్‌కు స్వాగతం

-నిరుద్యోగమార్చ్‌కు వెళ్తున్న నేతకు సన్మానాలు

ఘట్‌కేసర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్‌లో శనివారం బిజెపి రాష్ట్రశాఖ అధ్యక్షులు-ఎంపీ బండి సంజయ్ కుమార్‌కు బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రశ్నపత్రాల లీకేజీలకు నిరసనగా బండి సంజయ్ హనుమకొండలో శనివారం సాయంత్రం నిరుద్యోగమార్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా హైదరాబాద్ నుంచి భారీ కాన్వాయ్‌తో రోడ్డుమార్గాల హనుమకొండకు బయలు దేరివెళ్లారు. ఘట్‌కేసర్ బైపాస్ రహదారి చౌరస్తాలో బండి సంజయ్‌కి పార్టీ నాయకులు స్వాగతం పలికారు. మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో సంజయ్‌ని కొద్దిసేపు ఆపగా నాయకులు శాలువాలతో సన్మానించి ఆయన వెంట వెళ్లారు. ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మండలశాఖ అధ్యక్షుల చలువాది ప్రవీణ్ రావు, బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి చిత్తరంజన్‌రెడ్డి, సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేంధర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు కొమ్మిడి శోభారాణి, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మున్సిపల్, మండల ప్రధానకార్యదర్శులు గుండ్ల రామతీర్థగౌడ్, బొక్క రవీందర్‌రెడ్డి, కొటగిరి ప్రభంజన్‌గౌడ్, రాచకట్ల శ్రీశైలం, ఉపాధ్యక్షులు సాల్వే రు రఘు, పీర్జాదీగూడ ఎంసీ అధ్యక్షులు నమిలికొండ అనిల్‌రెడ్డి, పోచారం మున్సిపల్ అధ్యక్షులు సురేశ్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్

ఘట్‌కేసర్‌లో బిజెపి అధ్యక్షులు బండి సంజయ్‌కి స్వాగతం పలుకుతున్న నాయకులు

కొమ్మిడి దామోదర్‌రెడ్డి, వార్డు సభ్యులు బేలె సురేశ్, మహిళా మోర్చ నాయకురాలు సంతోష, నాయకులు జిల్లాల రాజశేఖర్‌రెడ్డి, బసవ రాజుగౌడ్, కట్ట రాజశేఖర్‌రెడ్డి, కట్ట మధుసూధన్‌రెడ్డి, కట్ట హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్, రామంతాపూర్ పబ్లిక్ స్కూల్స్‌లో 1వ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

-జిల్లా నుంచి షెడ్యూల్డ్ కులాల బాలబాలికలకు అవకాశం

-మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15, ప్రభాతవార్త

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, రామంతాపూర్ పబ్లిక్ స్కూల్స్ నందు 1వ తరగతిలో ప్రవేశం కొరకు జిల్లా నుంచి షెడ్యూల్డ్‌కులాల బాలబాలికల నుంచి ధరఖాస్తులు కోరుతున్నట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి 1వ తరగతి ప్రవేశంల కొరకు ఈ నెల 18వ తేదీ నుంచి మేడ్చల్ జిల్లా షెడ్యూల్డ్‌కులాల అభివృద్ధి కార్యాలయంలో ఉచితంగ ధరఖాస్తులు ఫామ్స్ ఇవ్వటం జరుగుతుందని అన్నారు. పూర్తి చేసిన ధరఖాస్తులు మే1వ తేదీ సాయంత్రం 4గంటలలోపు ధరఖాస్తులు పూర్తి చేసి వ్యక్తిగతంగ విచ్చేసి జిల్లా కలెక్టరేట్‌లోని షెడ్యూల్డ్‌కులాల అభివృద్ధి కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందన్నారు. అర్హులైన ధరఖాస్తులను గుర్తించి మే 4వ తేదీన సాయంత్రం 4గంటలకు అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ కార్యాలయంలో లాటరీ నిర్వహించబడుతుందన్నారు. జిల్లాకు చెందిన నివాసులుగా ఉండాలని, మీసేవా ద్వారా స్థానికత సర్టిఫికెట్ పొందాల్సి ఉంటుందన్నారు. 1జనవరి2017నుంచి 31డిసెంబరు2017మధ్యలో పుట్టిన వారుగ ఉండాలన్నారు. మున్సిపల్ లేదా తహసీల్దార్ నుంచి సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుందన్నారు. కుల,దృవీకరణ పత్రం మీసేవా నుంచి పొంది ఉండి ఎంపిక సమయంలో జత పర్చాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతం వారికి లక్ష50వేలు లోపు, పట్టణ ప్రాంతం వారికి 2లక్షల రూపాయలు లోపు ఉండాలని, ఒరిజినల్ దృవపత్రం ధరఖాస్తు వెంట సమర్పించాల్సి ఉంటుందన్నారు. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డుల జిరాక్స్ కాపీలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఒక కుటుంబం నుంచి ఇద్దరికి మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. ఇతర సమాచారంకు జిల్లా షెడ్యూల్డ్‌కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంబంధిత అధికారులను సంప్రదించవచ్చని సూచించారు.

ఏపియంకు విఓఏల సమ్మె నోటీసు

ఝరాసంగం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: ఈ నెల 17వ తారీఖు నుంచి నిరవధిక సమ్మెకు పూనుకుంటున్నట్లు ఇందిరా క్రాంతి పథకం విఓఏలు ఏపియంకు శనివారం నోటీసు పత్రం అందచేశారు. ఈ సందర్భంగా విఓఏల సంఘం అధ్యక్షులు పద్మా రాణి, కారయ్రదర్శి నింగమ్మ, ప్రధాన కార్యదర్శి ఖాజామియాలు మాట్లాడుతూ ఐకెపి విఓఏలను పెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 26వేల రూపాయల కనీస వేతనం అందించాలని డిమాండ్ చేశారు. 10 లక్షల సాధారన భీమా, ఆరోగ్య భీమా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. సెర్ఫ్ నుంచి ఐడి కార్లు ఇవ్వాలన్నారు. గ్రామ సంఘం గ్రౌండింగ్‌లో సంబంధం లేకుండా ప్రతి నెల వేతనాలు తమ ఖాతాల్లో క్రెడిట్ అయ్యేలా చూడాలన్నారు. విఓఏలతో ఆన్‌లైన్ పనులు చేయంచకూడదన్నారు. విఓఏలపై మహిళా సంఘాల ఒత్తిడి అధికమైనందున ఎస్‌హెచ్‌జిలకు విఎల్‌ఆర్ అభయహస్తం డబ్బులు చెల్లించాలని సూచించారు. ఎస్‌హెచ్‌జి, విఓ లైవ్ మీటింగ్స్‌లను రద్దు చేయాలన్నారు. ఆర్హులైన విఓఏలను సిసిలుగా పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. కార్యక్రమంలో విఓఏలు సిరాజోద్దిన్, సిద్దప్ప, మొహ్మద్, సోఫియోద్దిన్, మరియ మ్మ, వసంత, స్వరూప, నాగమణి, పుష్పలత, బి రాజు, బి నాగరాజు పాల్గొన్నారు.

ఉజ్జీవ కూటముల జాతరకు జడ్పీటిసి విరాళం

న్యాల్‌కల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మండలంలోని హద్నూర్ గ్రామంలో ఈస్టర్ గుట్ట వద్ద శుక్రవారం నుంచి నిర్వహిస్తున్న 23వ మెథడిస్ట్ క్రైస్తవ ఉజ్జీవ కూటముల జాతర ఉత్సవాలకు జడ్పీటిసి సభ్యురాలు బోడ స్వప్న భాస్కర్ తన వంతుగా 15వేల రూపాయలను విరాళంగా అందచేశారు. శనివారం ఈస్టర్ గుట్ట వద్దకు బిఆర్‌ఎస్ నాయకులతో చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేసి జాతర నిర్వాహకులకు తన వంతుగా 15వేల రూపాయలను అందచేశారు. ఈ సందర్భంగా జడ్పీటిసి సభ్యురాలు స్వప్న భాస్కర్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగే ఉజ్జీవ కూటముల జాతరకు తరలివచ్చే భక్తులకు తగు సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాతంశెట్టి రాజ్‌కుమార్, నాయకుల స్వామిదాస్, సర్కింట్ పాస్టర్, పాస్టర్లు, నాయకులు రాజారావు, స్వామిదాస్, నర్సింలు, శా మ్యూల్, లేమెన్, యూత్ సభ్యులు సునీల్, సలోమాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీరంరగూడలో బసవన్న కాంస్య విగ్రహావిష్కరణ

-జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షులు ప్రసాది మధు శేఖర్

సదాశివపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: ఈ నెల 16వ తారీఖున పటాన్‌చెరువు నియోజకవర్గంలోని బీరంగూడ కమాన్ వద్ద విశ్వగురువు శ్రీ మహాత్మా బసవేశ్వరుడి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని కార్యక్రమానికి వీరశైవులు, బసవేశ్వరుడి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షులు ప్రసాది మధు శేఖర్, ప్రధాన కార్యదర్శి అనిమిశెటిప్ప జయప్రకాశ్‌లు సూచించారు. శనివారం పట్టణంలో స్థానిక విలేఖరులతో మధు శేఖర్ మాట్లాడుతూ ఉదయం 10.30 గంటలకు బీరంగూడ కమీన్ వద్ద ప్రముఖుల సమక్షంలో అశ్వరూడ విశ్వగురువు అందరి వాడు మహాత్మా బసవేశ్వరుడి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లోని వీరశైవ లింగాయత్‌లు తమ కుటుంబ సభ్యులతో కార్యక్రమానికి చేరుకుని ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయాలని వినతి చేశారు.

మాపై ఉంచిన నమ్మకంతోనే ముందుకు సాగుతున్నాం

అంతర్జాతీయ ఆర్థిక సేవల గ్రూప్ మిరే ఎసెట్ తమ ఆన్‌లైన్ రిటైల్ స్టాక్ బ్రోకింగ్ ప్లాట్‌ఫాం ఎం.స్టాక్ ప్రారంభించి ఏడాది పూర్తయింది.ఇందులో 1.8 లక్షల మంది పెయిడ్ యూజర్లు ఉన్నారు.రూ.999 వన్ టైమ్ ఫీజుతో లభించే జీరో బ్రోకరేజ్ ఇన్ ప్రొడక్ట్స్ ఫర్ లైఫ్ ధర ఎం.స్టాక్ వృద్ధికి దోహదం చేసింది.యాక్టివ్ క్లయింట్ రేషియో 71శాతం 8.5 కోట్లకు పైగా ట్రేడ్లు,ఒక సంవత్సరంలో 71లక్షలకు పైగా యాప్ డౌన్‌లోడ్‌లను బట్టి ట్రేడింగ్ ఆడియన్స్‌లో ఎం.స్టాక్‌కు పెరుగుతున్న ప్రజాదరణ తెలుస్తుంది.రూ.180 కోట్లకు పైగా మార్జిన్ ట్రేడింగ్ ఫెసిలిటీ బుక్‌సైజ్ ఉన్నట్లు తెలిపింది. అరుణ్ చౌదరి మాట్లాడుతూ..మాపై నమ్మకం ఉంచి ఈ వృద్ధి ప్రయాణంలో ముందుకు సాగినందుకు మా వినియోగదారులందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

సమస్యల పరిష్కారానికే స్వచ్ఛ సర్వేక్షన్

రామచంద్రాపురం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: జీహెచ్‌ఎంసీ పరిధిలోని ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్, ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి, రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీల్లో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆయా శాఖల అధికారులతో ప్రతి నిత్యం ఉదయంయ రెండు కాలనీల్లో పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని అక్కడికి అక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమస్యల పరిష్కారానికి నిధులు అవసరమైతే అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తారన్నారు. 14 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో ప్రతి అధికారి అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. వారం రోజులకు ఒక మారు స్వయంగా తానే సమీక్ష నిర్వహిస్తామన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత లేదన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు సింధు ఆదర్శ్‌రెడ్డి, పుష్ప నగేష్, పాల్గొన్నారు.

తమ భాగస్వామంతో సంయుక్తంగా సహకరిస్తాం

శామీర్ పేట ఏప్రిల్15,ప్రభాతవార్త : బజాజ్ ఆటో లిమిటెడ్,ట్రయంఫ్ మోటార్ సైకిల్స్ లిమిటెడ్ ట్రయంఫ్ వారి సెల్స్,మార్కెటింగ్ కార్యకలాపాలను బజాజ్ ఆటోకు విజయవంతంగా బదిలీ చేయడం పూర్తి చేసినట్లు ప్రకటించారు.2020లోనే రెండు కంపెనీల మధ్య వూహాత్మక భాగస్వామ్యం గురించి ప్రకటించారు.ఆ తర్వాత తమ భాగస్వామ్యం తదుపరి దశను రెండు సంస్థలూ తాజాగా ధృవీకరించాయి. ఇప్పుడు కొత్త శ్రేణి మిడ్ సైజ్ ట్రయంఫ్ మోటార్ సైకిళ్లను సృష్టించడానికి సంయుక్తంగా సహకరిస్తామని ఇద్దరూ తెలిపారు.ఈ రెండు సంస్థల భాగస్వామ్యం 2023 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుంది.ప్రస్తుతం ట్రయంఫ్ మోటార్ సైకిల్ సంస్థకు ఉన్న 15 డిలర్‌షిప్‌లను ఇకపై బజాజ్ ఆటో నిర్వహిస్తుంది.

చలి వేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

రామచంద్రాపురం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: వేసవి కాలంలో బాటసారులకు చలి వేంద్రాలతో తమ దాహర్తి తీర్చుకునే అవకాశం ఉంటుందని పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ చౌరస్తాలో రామచంద్రాపురం మండల బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం మూలంగా ఎండలు దంచికొడుతున్నాయని, బాటసారులకు దాహం వేస్తే తమ గొంతులను తడార్పుకునేందుకు ఇబ్బందు పడేవారని, చలి వేంద్రాలతో చల్లని నీటితో తమ గొంతులను తడార్పుకునే అవకాశం ఉంటుందన్నారు. చలి వేంద్రం ఏర్పాటు చేసిన బ్రహ్మణ సంఘం బాధ్యులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు పనుల కోసం ఇంటి బయటకు వెళ్లే సమయాల్లో తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఎండలకు మాడకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు నగేష్ కురుమ, ఆదర్శ్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య యాదవ్, బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలి

చిన్నశంకరంపేట,ఏప్రిల్ 15, ప్రభాతవార్త: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా సమన్వయ కర్త దేవయ్య డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ మహెందర్‌గౌడ్ టీఎస్‌సీపీఎస్‌ఈయూ కరపత్రికను తహసీల్దార్ మహెందర్‌గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం దేవయ్య మాట్లాడుతూ నేడు జిల్లా కేంద్రంలో నిర్వహించే పెన్షన్ కాన్స్టిట్యూషనల్ మార్చ్ ర్యాలీలో ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లాఉపాధ్యక్షుడు సత్యనారాయణ, రాజ్‌కుమార్, రియాజ్, శ్రీకాంత్,చంద్రయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మోతే లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలల్లో ఎమ్మెల్యే

మిరుదొడ్డి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని మోతేలో జరుగుతున్న శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి పంచమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో మెదక్ ఎంపి ప్రభాకర్‌రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావులు పాల్గొన్నారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎంపి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే రఘునందన్‌గరవు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అకాంక్షించారు. కార్యక్రమంలో బిజెపి, టిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు గజ్జల సాయిలు, వల్లాల సత్యనారాయణ, బీంరావు, పాల్గొన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు అందిచడమే లక్ష్యం

శామీర్‌పేటఏప్రిల్15,ప్రభాతవార్త : స్మార్ట్‌ఫోన్స్,గృహోపకరణాలు,ఇంకా ఎన్నో విస్తృతమైన శ్రేణులలో విస్తృత శ్రేని ఉత్పత్తులు నుండి కస్టమర్స్ షాపింగ్ చేయడానికి అమేజాన్ ఇండియా బ్లాక్ బస్టర్ వేల్యూ డేస్‌ని తమ కస్టమర్స్ కోసం ప్రకటించింది.ఈ బ్లాక్ బస్టర్ వేల్యూ డేస్ ఏప్రిల్ 17వరకు కొనసాగుతాయి.బ్లాక్ బస్టర్ వేల్యూ డేస్‌కు విగార్డ్ మద్దతు ఇస్తోంది.సురక్షితమైన చెల్లింపులు సులభంగా వాపసు చేయడం వంటి సదుపాయాలతో గొప్ప ధరలకు కస్టమర్స్ షాపింగ్‌ను ఆనందించవచ్చని వెల్లడించింది.

కండ్లకోయకు గోపాలకృష్ణకు దళిత రత్న అవార్డు

మేడ్చల్, ఏప్రిల్ 15. ప్రభాతవార్త ః

మేడ్చల్ మండలంలోని కండ్లకోయ గ్రామానికి చెందిన గోపాలకృష్ణకు అంబేద్కర్ జయంతి సందర్భంగా దళిత రత్న అవార్డును అందజేశారు. ప్రభుత్వం ప్రతి ఏటా అంబేద్కర్ జయంతి సందర్భంగా అందజేసే దళిత రత్న అవార్డును జయంతి ఉత్సవాల కమిటి చైర్మన్ మేడి పాపయ్య ఆధ్వర్యంలో ఈ అవార్డు అందజేశారు. గోపాలకృష్ణకు ఈ అవార్డు రావడం పట్ల గ్రామ మాజీ సర్పంచ్‌లు నరేందర్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, స్వామితో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

స్నేహితుని కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సాయం



ఎస్‌కేఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్న నాయకులు

మర్పల్లి ఏప్రిల్ 15 ప్రభాతవార్త :

మర్పల్లి మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ పబ్బే విజయ్ మృతి చెందాడు.2003లో టెన్త్ క్లాస్ బ్యాచ్ స్నేహితులు కలసి మృతుడి కుటుంభానికి 50వేల రూపాయలు అందించారు మృతుడు విజయ్‌కి కుమారుడు ఇద్దరు కూతుర్లు ఉన్నారు ఇద్దరు కూతుళ్ళపేరున డిపాజిట్ చేయాలని వారు సూచించారు అందరం ఒకే తరగతిలో చదువుకున్నామని అందరితో కలసి మెలిసి ఉండే స్వభావం విజయ్‌దని అతడు మా కందరికి దూరం కావడం బాధాకరంగా ఉందని దేవుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని వారు కోరారు ఈసమావేశంలో టౌన్ ప్రెసిడెంట్ సాగర్ సొసైటి డైరెక్టర్ యాదయ్యవిలేకరి మహేష్ ప్రకాష్ రాము సునీల్ ప్రవీణ్‌గౌడ్ రాఘవేందర్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు .ఎస్ కే ఆర్ ట్రస్ట్ ద్వారా 50వేలు: మృతుడు విజయ్ కుటుంభానికి మర్పల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ రామేశ్వర్ ద్వారా తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మెన్ జిల్లా ప్రంధాలయ మాజి చైర్మెన్ కొండల్ రెడ్డి 50వేల రూపాయలు పంపగా శనివారం నాడు రామేశ్వర్ బీఆర్

అయ్యప్ప ఆలయంలో విషు మహోత్సవం

-పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

అయ్యప్ప దేవాలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్

నందిగామ ఏప్రిల్15,ప్రభాతవార్త :

నందిగామ మండల కేంద్రంలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో విషు పూజ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. శనివారం గురుబ్రహ్మ శ్రీ సతీషన్ నాయర్ ఆధ్వర్యంలో ఉదయం గణపతిపూజ, హోమం, అష్టాబీషేకాలు, అన్నదానం నిర్వహించారు. అయ్యప్ప స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన ఈ పూజలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. దేవాలయానికి వచ్చిన భక్తజనులకు అంతిరెడ్డిగూడకు చెందిన తుమ్మల నర్సింలు యాదవ్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో వంకాయల నారాయణ రెడ్డి, బి. సుదర్శన్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, బి.జంగయ్య గౌడ్, గడ్డల యాదగిరి, మెక్కోండ కుమార్ గౌడ్, దేపల్లే అశోక్ గౌడ్, చింపోటి కృష్ణ, అంజియాదవ్, మాదారం నర్సింలు గౌడ్, హరీజీవన్ తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయిబాబా సేవలు ఆదర్శనీయం

-ఎస్సై సుందరయ్య

చలివేంద్రంలో నీరు పోసి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై సుందరయ్య

ఆమనగల్లు, ఏప్రిల్15, ప్రభాతవార్త:

సమాజ శ్రేయస్సు కోసం సత్యసాయిబాబా చేపట్టిన సేవలు నేటి తరంతో పాటు భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ ఎస్సై సుందరయ్య అన్నారు. బాబా సూక్తులు, ఆశయాలు, సిద్ధాంతాలను ఆయన భక్తులు నిర్విరామంగా కొనసాగించడం ప్రతిఒక్కరూ గర్వించదగినదని ఆయన కొనియాడారు. ఆమనగల్లు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సత్యసాయి చలివేంద్రాన్ని శనివారం ఎస్సై సుందరయ్య ముఖ్య అతిథిగా హాజరై సత్యసాయి సేవా సమితి మాజీ కన్వినర్, ప్రముఖ సీనియర్ వైద్యులు దొంతు పుల్లయ్య, ప్రస్తుత కన్వినర్ దొంతు శ్రీనులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా సుందరయ్య సత్యసాయి బాబా భక్తులు చేపడుతున్న సేవలపై ప్రసంశల జల్లు కురిపించారు. వేసవి నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న చలివేంద్రం ఎంతో మందికి దాహం తీరుస్తుందన్నారు. దాదాపు 30 సంవత్సరాలుగా ప్రజల దాహార్తి తీరుస్తున్న ఆమనగల్లు సత్యసాయి సేవా సమితి ఔధార్యం ఎంతో గొప్పదన్నారు. అంతకు ముందు కన్వినర్ దొంతు శ్రీను ఆధ్వర్యంలో చలివేంద్రం వద్ద సత్యసాయి బాబా చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి భజనలు గావించారు. భజనలతో బస్టాండ్ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. కార్యక్రమంలో గాజుల శ్రీను, ఆమనగంటి సంజీవ్‌కుమార్, కృష్ణారెడ్డి, పోలిశెట్టి శ్రీనివాస్, నారాయణసాగర్, శ్రీశైలం, అప్పం తిరుపతయ్య, ఎన్.ఆర్ ప్రభాకర్, ఎన్.లింగం, బ్రహ్మం, గోల్డు రాము, ఎన్. శ్రీధర్, రామాచారి, శంకర్, అల్లాజి, పూల శ్రీనివాస్, పోలిశెట్టి నందు తదితరులు ఉన్నారు.

అవుశాపూర్‌లో బండి సంజయ్‌కు ఘనస్వాగతం

వరంగల్‌లో బీజేపీ చేపట్టిన నిరుద్యోగ మార్చ్‌కు వెళ్లుతూ అవుశాపూర్‌లో స్థానిక పార్టీ నాయకులు ఇచ్చిన విందులో పాల్గొన్న ఎంపీ, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్.

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:

బీజేపీ ఆధ్వర్యంలో వరంగల్‌లో చేపట్టిన నిరుద్యోగ మార్చ్‌కు వెళ్తున్న ఎంపీ, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్‌కు శనివారం అవుశాపూర్‌లో పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఘటకేసర్ మండలం అవుశాపూర్‌లో ఆపార్టీ నాయకుడు ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పీపీఆర్ కన్వెక్షన్ హాలులో ఏర్పాటు చేసిన విందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలో పార్టీ పరిస్థితిపై ఆరా తీశారు. పార్టీ అధ్యక్షుడికి స్వాగతం పలికిన వారిలో జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డితో పాటు స్థానిక ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి, అంకుశాపూర్ ఎంపీటీసీ కొమ్మిడి శోభారాణి, నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి తదితరులున్నారు.

బాబగూడలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు ముహూర్తం

శామీర్‌పేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

బాబగూడ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు బాబగూడ గ్రామ సర్పంచు మేడి లతరవి ముహూర్తం చేశారు. శనివారం శామీర్‌పేట మండలంలోని బాబగూడ గ్రామంలో సిడిఎఫ్ నిధులు సుమారు 10లక్షల రూపాయలు మంజూరు కావటంతో సర్పంచు మేడి లతరవి సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. బాబగూడ గ్రామంలోని సింగిరెడ్డి యాదిరెడ్డి ఇంటి నుంచి పడమటి నర్సింహ్మరెడ్డి ఇంటి వరకు సిసి రోడ్డు ఏర్పాటుకు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు గ్రామ సర్పంచు మేడి లతరవి, ఉపసర్పంచు సింగిరెడ్డి భాస్కర్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు మేడి లతరవితో పాటు ఉపసర్పంచు ఎస్.భాస్కర్‌రెడ్డి, వార్డుసభ్యులు దయాకర్‌రెడ్డి, కల్పన, ఎం.రాజు, కోఆప్షన్‌సభ్యులు వెంకట్‌రెడ్డి, మండల పిఆర్ ఎఇ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ నాయకులు ఎస్.నర్సింహ్మరెడ్డి, సత్తిరెడ్డి, పి.నర్సింహ్మరెడ్డి, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

.బాబగూడ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు ముహూర్తం చేసిన బాబగూడ గ్రామ సర్పంచు మేడి లతరవి, ఉపసర్పంచు ఎస్.భాస్కర్‌రెడ్డి, పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు

అధునాతన హంగులతో ఠాణా

- తీరనున్న నందిగామ పోలీసుల వేతలు
-పోలీస్ స్టేషన్ భవనాన్ని సందర్శించిన డిసిపి

నందిగామ ఏప్రిల్15,ప్రభాతవార్త :

ఎన్నో ఎళ్లనాడు కట్టిన పురాతన గ్రామ పంచాయతీ భవనంలో అరకోర సౌకర్యాలతో ఇరుకు గదుల మధ్య ఇబ్బందులకు గురవుతూ విధులు నిర్వహించిన నందిగామ పోలిస్ స్టేషన్ ఎట్టకేలకు నూతన భవనంలోకి మారనుంది. మండల కేంద్రం ఏర్పాటు నుండి తీవ్ర ఇబ్బందులు పడిన వారి వేతలు ఎట్టకేలకు తీరనున్నాయి. కొత్తగా ఏర్పడిన నందిగామ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ భవనంలో పోలీస్ స్టేషన్ ప్రారంభించారు. ఒక ఎస్సై పదుల సంఖ్యలో కానిస్టేబుల్‌లలో మొదలైంది. అప్పటి నుండి ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ ఒక సిఐ, ఎస్సైలు, ఎఎస్ఐ ,హెడ్‌కానిస్టేబుళ్లు ఇలా ఎదుగుతూ వచ్చింది. ప్రస్తుతం పోలీస్ స్టేషన్‌లో ఒసిఐ, ఓఎఎస్ఐ, 27 మంది కానిస్టేబుళ్లు పనిచేస్తున్నారు. ఇరుకైన భవనంలోనే లా అండ్ ఆర్డర్, క్రైం ,ట్రాఫీక్ పనులను కొన్నసాగిస్తూ తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారులు సిబ్బంది కూర్చునేందుకు స్థలాలు లేక పైన వరాండాలో కుర్చీలు వేసుకొని కూర్చోని విధులు నిర్వహించారు.

కొత్త పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిసిపి

నందిగామ మండల కేంద్రంలో నాట్కో ట్రస్ట్ సహకారంతో అత్యాధునిక హంగులతో నిర్మించిన నందిగామ పోలిస్ స్టేషన్‌ను శనివారం శంషాబాద్ డిసిపి నారాయణ రెడ్డి షాద్‌నగర్ ఎసిపి కుషాల్కర్‌లు సందర్శించారు. వచ్చే వారంలో బుధ, లేదా గురు వారాలో ప్రారంభ ముహుర్తాన్ని ఖరారుచేవారు. వచ్చే వారంలో ప్రముఖులచే ప్రారంబించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కొత్త భవనం ప్రారంభానికి సంబంధించిన విషయాలను చెపట్టబోయే ప్రణాళికాంశాలపై స్థానిక సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్యకు పలు సూచనలు చేశారు. వీరి వెంట నాట్కో ట్రస్ట్ హెచ్ఆర్ మేనేజర్ సత్యనారాయణ, ఎస్ఐ గోపాల్‌లు ఉన్నారు.

నందిగామలో నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనం

పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన శంషాబాద్ డిసిపి,

కార్పొరేట్ కార్యాలయాన్ని తలదన్నేలా ...

నందిగామ పాత జాతీయ రహదారి పక్కన నిర్మించిన నూతన పోలిస్ స్టేషన్‌ను చూసిన ప్రతి ఒక్కరూ కార్పొరేట్ కార్యాలయాంలా ఉందంటున్నారు. రెండు అంతస్తుల్లో భవనం, దాని ముందు పచ్చికబయళ్లు, కంపౌండ్ హాల్, ముందు పార్కింగ్ సౌకర్యం, వాస్తు ప్రకారం ఉండాల్సిన వాటితో పాటు ముస్తాబు చేస్తున్నారు. ఎట్టకేలకు నూతన పోలీస్ స్టేషన్ భవనం ప్రారంభోత్సవానికి నోచుకోవడంతో తమకు సౌకర్యవంతంగా ఉంటుందని కార్యాలయం సిబ్బంది చర్చించుకుంటున్నారు.

ప్రతి గ్రామాన్ని సమస్య లేకుండా తీర్చిదిద్దుతా

-అభివృద్ధి, ప్రజా సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యం
-తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

పెద్దేముల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సమస్యలేని గ్రామంగా తీర్చిదిద్దుతామని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. పల్లెపల్లెకు పైలెట్‌లో భాగంగా శనివారం పెద్దేముల్ మండలంలోని బండమీదిపల్లి, రచ్చకట్టతాండా, జైరాంతాండా, ఓమ్లానాయక్‌తాండా, పాషపూర్, రాంసింగ్‌తాండా, అడికిచెర్ల, ఊరెంటితాండా, బాయిమీదితాండాలలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ హయంలోనే పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకెళుతున్నాయని అన్నారు. అభివృద్ధి, ప్రజాసంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యమని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్ స్థానంలో ఉందని గుర్తుచేశారు. గత పాలకులు దొంగల్లా వచ్చి దొంగల్లా పారిపోయారని ఆరోపించారు. అభివృద్ధిని విస్మరించి జేబులు నింపుకోవడానికే సరిపోయారని విమర్శించారు. సిఎం కేసిఆర్ హయంలో తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణగా రూపుదిద్దుకోబోతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపీటీసీల ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షులు వెంకటేష్‌చారీ, మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, పెద్దేముల్ ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బి.జనార్ధన్‌రెడ్డి, యంపిటీసీల ఫోరం అధ్యక్షుడు ధన్‌సింగ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు తులసి రమేష్, హైదర్, జ్ఞానేశ్వర్, భరత్, పాండు, రమేష్, సీనియర్ నాయకులు రుక్మాపూర్ రమేష్, నరేష్‌రెడ్డి, శిబ్బి, మాజీ వైస్ యంపిపి లక్ష్మన్, నాగులపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మల్‌రెడ్డి, మట్ట శ్రీనివాస్, రాంరెడ్డి, హన్మాపూర్ వెంకట్, రాజ్‌కుమార్, జైరామ్, డివై ప్రసాద్, బండమీదిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోటోరైటప్: అడ్కిచెర్లలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

గ్రామాల అభివృద్ధిలో నిర్లక్షం వహిస్తే చర్యలు తప్పవు
-ఓమ్లానాయక్‌తాండా సర్పంచ్‌ను విధుల నుంచి తొలగించాలని ఎమ్మెల్యే ఆదేశం

..గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లు నిర్లక్షం వహిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం పల్లెపల్లెకు పైలెట్‌లో భాగంగా ఓమ్లానాయక్‌తాండాలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గత నాలుగైదు నెలల నుంచి పారిశుద్ధం, వీది దీపాలు, పరిశుభ్రత తదితర సమస్యల పట్ల సర్పంచ్ రుక్కిబాయి నిర్లక్షంగా వ్యవహరిస్తోందని గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళగా ఆయన పై విధంగా స్పందించారు. గ్రామ అభివృద్ధిలో నిర్లక్షంగా వ్యవహరిస్తున్న సర్పంచ్ రుక్కిబాయిని విధుల నుంచి తొలగించి చెక్ పవర్ రద్దు చేయాలని యంపిఓ షేక్ సుష్మాకు ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామ ఉపసర్పంచ్‌గా ఉన్న రవికి సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఆల్ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరిరాజుకు దళితరత్న అవార్డు

మొయినాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :

మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామానికి చెందిన బేగరి రాజుకు దళితరత్న అవార్డుకు ఎన్నికయ్యారు, ప్రతి ఏటా మహనీయుల ఉత్సవాలను నిర్వహిస్తు, పూలే, అంబేద్కర్, ఆశయాల కోసం సమాజంలో నిత్యం తనవంతుగా నిరంతరం శ్రమిస్తు, ఎంతో మందిని యువతను సామాజిక బాధ్యతగా ముందుకు నడిపిస్తున్నాడు, శుక్రవారం హైద్రాబాద్ లోని రవీంద్రభారతిలో ఆల్ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరి రాజుకు, హైద్రాబాద్ నగర మహనీయుల జయంతి ఉత్సవాల కమీటి చైర్మెన్ జంగయ్య చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందజేసి, సన్మానం చేశారు, ఈ సందర్భంగా బేగరిరాజు మాట్లాడుతూ సమసమాజ నిర్మాణంలో డా. బాబు జగ్జీవన్ రామ్, మహాత్మాజ్యోతిరావు పూలే, డా.అంబేద్కర్ గార్ల ఆశయాల కోసం పనిచేయడం అంటే అదృష్టంగా, సమాజం పట్ల నాకు ఉన్న బాధ్యతగా భావిస్తు పనిచేస్తున్నానని అన్నారు, నాకు దక్కిన దళితరత్న అవార్డు సమాజం పట్ల, మహానీయుల ఆశయాల పట్ల నా యొక్క బాధ్యతను ఇంకా పెంచిందన్నారు, ఈ కార్యాక్రమంలో ఆలిండియా అంబబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కడారం వినయ్ కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్ , మల్లేపల్లి శ్రీనివాస్ ప్రమోద్ తధితరులు పాల్గొన్నారు,

ఇంటికి నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు

-ఇంట్లో ఎవరు లేకపోవడంతో తప్పిన ప్రమాదం
-రూ.2 లక్షల నష్టపరిహారాన్ని చెల్లించాలని బాధితురాలి వినతి

బుద్ధారంలో కాలిపోయిన ఇల్లు

పెద్దేముల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:

రాత్రి పూట ఇంటికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించిన సంఘటన పెద్దేముల్ మండలంలో చోటుచేసుకుంది. భాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ మండలం బుద్దారం గ్రామానికి చెందిన బ్యాగరి అంజిలమ్మ ఈ నెల 12న తన అక్క ఉండే కుంచారం గ్రామానికి వెళ్ళింది. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటికి నిప్పంటించడంతో కాలిపోయింది. ఇంట్లో ఉన్న బియ్యం, పప్పు, ఇతర సామాన్లతో పాటు నగదు రూ. 5 వేలు కూడా కాలిపోయాయి. గమనించిన గ్రామస్థులు అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేయడంతో వారు వెంటనే చేరుకొని ఫైరింజన్ ద్వారా మంటలు ఆర్పివేసారు. ఇల్లు కాలిపోవడంతో రూ. 2 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, లేదా ప్రభుత్తం తరపున కొత్త ఇంటిని మంజూరు చేసేలా చూడాలని భాధితురాలు విన్నవించారు. ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పిందని గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయగా కేసున మోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అన్వేష్‌రెడ్డి తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన బ్యాగరి అంజిలమ్మ ఇల్లు కాలిపోయి నష్టపోయిందని అందుకు ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ లక్ష్మి వెంకటయ్య విజ్ఞప్తి చేశారు.

సిఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు వరం

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

యాచారం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేద ప్రజలకు అండగా ఉంటుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన శ్రావణికి రూ. 13 వేలు, అలివేలుకు రూ. 18 వేలు, విజయలక్ష్మికి రూ. 14 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద మంజూరు కావడంతో ఎమ్మెల్యే లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, చౌదర్‌పల్లి సర్పంచ్ నాయిని నర్సిరెడ్డి, గ్రామశాఖ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎండి షమీం, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రాథమిక విద్యకు సిద్ధం చేయాలి: ఎంపిపి

చిన్నారులకు సర్టిఫికెట్‌లు అందజేస్తున్న దృశ్యం

యాచారం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

మండలంలోని తాటిపర్తి గ్రామంలోని గొల్లగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పూర్వ ప్రాథమిక విద్య(ఎర్లీ చైల్డ్ కరిక్యులమ్ ఎడ్యుకేషన్) బడికి తయారీపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపిపి కొప్పు సుకన్య భాషా అంగన్‌వాడీ కేంద్రాల్లో జరిగే పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాల ద్వారా పిల్లలను శారీరక, సామాజిక, మేధస్సు, బడికి సంసిద్ధత అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బాబయ్య, ప్రధానోపాధ్యాయులు విజయేందర్‌రెడ్డి, సూపర్‌వైజర్ తులసి, అంగన్‌వాడీ టీచర్ రమణమ్మ, పద్మ, ఎఎన్ఎం స్వప్న, ఆశా వర్కర్ అస్మత్ బేగం తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడాల్లో రాణించాలి

- సర్పంచ్ ఉదాన్‌రావు బుచ్చన్న యాదవ్

పూడూరు మండలం దేవనోనిగూడాలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందన జట్లకు కప్పులను అందజేస్తున్న సర్పంచ్ బుచ్చన్న, వెంకటయ్య, పెంటయ్య తదితరులు

పూడూరు. ఏప్రిల్ 15, ప్రభాతవార్త :

ఆటలలో గ్రామీణ ప్రాంతాలనుండే దేశానికి ప్రాతినిధ్యం వహించినవారు ఎందతో క్రీడాకారులు ఉన్నారని సర్పంచ్ ఉదాన్‌రావు బుచ్చన్న యాదవ్ పేర్కొన్నారు. పూడూరు మండలం పరిధిలోని దేవనోనిగూడ గ్రామంలో గత వారం రోజులుగా నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ శనివారంతో ముగిసింది . ఫైనల్లో రంగాపూర్ జట్టు ప్రథమస్థానం పొందగా, తిర్మలాపూర్ జట్టు ద్వితీయ స్థానంతో సరిపెట్టుకొంది. గెలుపొందిన జట్లకు కప్పులతోపాటు మొదటి బహుమతి రూ.30వేలు రెండవ బహుమతి రూ.15 నగదును మండల స.హ చట్టం కన్వీనర్ ఎ వెంకటయ్యతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ యువత చదువుతోపాటు ఆటల్లో రాణించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాలనుండే యువత మట్టిలో మాణిక్యాల్లా ఆటల్లో రాణించి దేశానికి ప్రాతినిద్యం వహించిన క్రీడాకారులు ఎందరో ఉన్నారని గుర్తుచేశారు. ఆటల పోటీలలో ఓటమీ, గెలుపు సహజమని, ఓడినవారు నిరాశకు గురికాకూడదని, నేటి ఓటమి రేపటి గెలుపుకు నాందిగా భావించాలని వివరించారు. ఆటల్లో చురుకుగా పాల్గొనేవారికి శారీరక దారూఢ్యంతోపాటు మానసికోల్లాంగా ఉండే అవకాశం ఉందని వివరించారు. అనంతరం దళితరత్న అవార్డు గ్రహీత దేవనోనిగూడెం వెంకటయ్యను స్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు ధశరథ, రాజేందర్, రాకంచెర్ల దేవస్థానం చైర్మన్ జాజుల నర్సింహ్మ, మాజీ సర్పంచ్ పెంటయ్య, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యు మాజీ సర్పంచ్ పెంటయ్య, భాస్కర్, గోపాల్, రాములు, మండల టోర్నమెంట్ నిర్వాహకులు అశోక్, పాండు, యాదయ్య, మహేందర్, రాజు, మల్లేష్ పాల్గొన్నారు.

కొడిచెర్ల మాజీ సర్పంచ్ దన్నాడ లక్ష్మమ్మ మృతి

దన్నాడ లక్ష్మమ్మ బౌతికకాయనికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

కొత్తూర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :

కొత్తూర్ మండలంలోని కొడిచెర్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దన్నాడ లక్ష్మమ్మ(సరోజ) గత కొంతకాలంగా ఆనారోగ్యంతో బాదపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందారు. ఆమె సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఈసందర్భంగా పలువురు ప్రముఖులు భౌతికకాయానికి పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరామర్శించిన వారిలో షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, జడ్పీటీసీ ఎమ్మె శ్రీలతసత్యనారాయణ, ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, సర్పంచ్ అజయ్‌నాయక్, చిర్ర మధుసూదన్‌రావు, పీఎసీఎస్ డైరెక్టర్ ఎమ్మె అజయ్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కుమ్మరిగూడెం పాండు, రైతు కమిటీ అధ్యక్షులు ఎమ్మె వెంకటయ్య, ఎమ్మె నరసింహ్మ తదితరులు ఉన్నారు.

దివ్యక్షేత్రాల దర్శనంతో విజ్ఞానం

-బిజెపి మధ్యప్రదేశ్ వ్యవహరాల ఇంచార్జ్ మురళీధర్ రావు
-అత్వెల్లిలో భారత్ దర్శన్ యాత్ర ప్రారంభం

అత్వెల్లిలో భారత్ దర్శన్ యాత్రను ప్రారంభించిన బిజెపి మధ్యప్రదేశ్ వ్యవహరాల ఇంచార్జ్ పి. మురళీధర్ రావు

మేడ్చల్, ఏప్రిల్ 15. ప్రభాతవార్త ః

ఆధ్యాత్మికతకు నెలువైన భారతదేశంలో ప్రత్యేకతను కలిగి ఉన్న దివ్య క్షేత్రాలను దర్శించుకోవడం ద్వారా ఆధ్యాత్మికతతో పాటు విజ్ఞానాన్ని పొందవచ్చని బిజెపి మధ్యప్రదేశ్ వ్యవహరాల ఇంచార్జ్ పి. మురళీధర్ రావు అన్నారు. భాగ్యనగర్ తెలుగు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు నేతృత్వంలో భాగ్యనగర్ నుండి మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిన్ వరకు గల దివ్య క్షేత్రాల పర్యటనకు గాను చేపట్టిన భారత్ దర్శన్ యాత్రను మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లి గ్రామంలో గల వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జెండా ఊపి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గల దివ్య క్షేత్రాలన్ని ఒక్కో ప్రత్యేకతతో శోభిల్లుతున్నాయని అన్నారు. విజ్ఞానం ఉట్టి పడుతున్న వాటిని దర్శించుకుని జ్ఞానాన్ని ఆర్జించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, జిల్లా ఇంచార్జ్ నరేందర్ రావు, సీనియర్ నాయకులు కేశవరెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, నాయులు రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ప్రేమ్‌దాస్, ఈశ్వర్, వెంకటేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గురుకుల పాఠశాల ఖాళీ సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష

కొడంగల్, ఏప్రిల్ 15ప్రభాతవార్త

తెలంగాణా గిరిజన గురుకుల విద్యాలయాల(సాంఘీక సంక్షేమం, గిరిజన సంక్షేమం) యందు 6వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి గాను ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ ఇ.బలరాం తెలిపారు. తెల

5వ రోజుకు చేరిన విఓఎల నిరవధిక సమ్మె

బంట్వారం మండల కేంద్రంలో 5వ రోజు చేరిన నిరవధిక సమ్మె చేస్తున్న వీఓఏలు

కోట్‌పల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :
బంట్వారం మండల కేంద్రంలో గత ఐదు రోజుల నుంచి వీఓఏలా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వీఓఏలా సంఘం నాయకులు నర్సిములు అన్నారు. శనివారం నాడు నిరవధిక సమ్మెలో భాగంగా అయన మాట్లాడారు. మండలంలో వివిధ గ్రామాలల్లో పని చేస్తున్న వీఓఏలు పని చేస్తున్నారని కనీస వేతనం రూ.18000, ఇవ్వాలని అయన ప్రభుత్వని డిమాండ్ చేశారు. అనంతరం బీజెపి సీనియర్ నాయకులు బసిరెడ్డి వీఓలకు మద్దతూ తెలి అయన మాట్లాడారు. గ్రామాలల్లో పని చేస్తున్న వీఓఏలా న్యాయమైన డిమాండ్‌లను అమలు చేయాలన్నారు. వీఓఏలకు రూ 4000, ఇస్తే ఏమి సరిపోతుందన్నారు. నిత్యవసర ధరలు పెరిగిపోవడంతో నాలుగు వేల రూపాయాలు ఏమి సరిపోవడం లేదని కనీస వేతనం రూ. 18000, పెంచాలని అయన ప్రభుత్వని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మహేష్, ప్రధాన కార్యదర్శి మల్లేశం, సుభాష్, రాజు, వీఓఏలు లాలయ్య, ప్రవీణ్, మచ్చెందర్, వీరేశం, రామక్రిష్ణ, నరేందర్, సూనంద, రాజవర్ధన్‌రెడ్డి, మల్లప్ప పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా : బిఎంఆర్

చౌడపూర్ ఏప్రిల్15, ప్రభాతవార్త :
మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో బిఎంఆర్ ఫౌండేషన్ కార్యాలయంను డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి ప్రారంభించారు. బిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని, బిఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా పేదలకు లబ్ధి పొందేలా కృషి చేస్తానని మనోహర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ అనంతయ్య, ఎంపిటిసి రాంలాల్, నాయకులు కొండన్న, మలే కృష్ణ గౌడ్, నర్సింలు, వినోద్, అశోక్, వెంకటయ్య, చంద్రయ్య, డాక్టర్ నర్సింలు, రఘు, పుర్సంపల్లి, శ్రీను, చెన్నయ్య, నర్సింలు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తకు ఆర్థిక సహాయం

చౌడపూర్ ఏప్రిల్15, ప్రభాతవార్త :
మండల కేంద్రానికి చెందిన మొలిగిద్ద పెంటమ్మ మరణించడంతో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు అండగా వారి కుటుంబానికి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మరియు డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి, బాధిత కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల చొప్పున స్థానిక నాయకుల ద్వారా ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివకుమార్, గ్రామపెద్దలు పాల నర్సింలు, కృష్ణయ్య, యాదయ్య, వార్డు సభ్యులు అశోక్, రామ కృష్ణ, దాసు, రమేష్, నర్సింలు, ప్రభు బిఆర్ఎస్ కార్యకర్తలు, పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణను జయప్రదం చేయండి

కరపత్రం విడుదల చేసిన నాయకులు

బషీరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:
అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణను జయప్రదం చేయాలని కెవిపిఎస్ ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. బషీరాబాద్ మండల పరిధిలోని గొట్టిగ కలాన్ గ్రామంలో ఈ నెల 21వ తేదిన ఉదయం 11గంటలకు ర్యాలీ నిర్వహించిన అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమరపు రవి పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ సందర్భంగా తాండూర్ పట్టణంలో శనివారం కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి సోమరపు రవి, సిఐటియూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్, సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, బషీరాబాద్ మండల అధ్యక్షులు సురేష్, ప్రకాష్, మొగులప్ప తదితరులు పాల్గొన్నారు.

తట్టెపల్లిని మండల కేంద్రంగా సాధించేవరకు పోరాటం

-మండల సాధన సమితి ఉపాధ్యక్షులు శంకర్

పెద్దేముల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:
తట్టెపల్లిని మండల కేంద్రంగా సాధించేవరకు తమ పోరాటం ఆగదని మండల సాధన సమితి ఉపాధ్యాక్షులు శంకర్, మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్ అన్నారు. పెద్దేముల్ మండలం తట్టెపల్లి చౌరాస్తాలో మండల సాధన సమితి సభ్యులు చేపట్టిన రిలే నిరహరదీక్ష శనివారంతో 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటక బార్డర్‌లో ఉండటమే కాకుండా గిరిజన ప్రాంతమైన తట్టెపల్లి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. విద్య, వైద్యంకు దూరంగా ఉన్న తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహబూబ్, హజీపటేల్, హబీబ్, పండరి, సలీం, ముబారక్, రవి, సాజిద్, నజీర్, ఖలీల్, రామప్ప, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

రిలే నిరహర దీక్షలో పాల్గొన్న నాయకులు, గ్రామస్థులు

నియోజకవర్గంలో పుంజుకుంటున్న వైఎస్సార్‌టీపీ

షాద్‌నగర్, ఏప్రిల్ 15, (ప్రభాతవార్త) :
తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు రాబోతుండటంతో అటూ అధికార పార్టీ నుంచి ఇటూ ప్రధాన ప్రతిపక్ష పార్టీలతో పాటు చిన్న చిన్న పార్టీలు ఎన్నికల్లో తన పట్టు నిలుపుకోవాలని చూస్తున్నాయి. అదేవిధంగా షాద్‌నగర్ నియోజకవర్గంలో సహితం అధికార పార్టీ, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు సహితం తమ పట్టును కోల్పోకుండా నిత్యం ప్రజల్లోకి వెళుతున్నాయి. ప్రజల్లో పట్టు సంపాదించుకోవడానికి తమ తమ ప్రయత్నాలు మొదలు పెట్టాయి. అందులో భాగంగానే నియోజకవర్గంలో వైఎస్సార్ టీపీ పార్టీ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం ఆధ్వర్యంలో ఆ పార్టీ సహితం క్రమం క్రమంగా ప్రస్తుతం నియోజకవర్గంలో వైఎస్సార్ టీపీ పార్టీ ఎదుగుదలను ప్రధానంగా రెండు విదాలుగా చెప్పుకోవచ్చని, పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలమ్మ చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్రకు ముందు.., తరువాత... అన్ననట్లు ఉందని ఆ పార్టీ కార్యకర్తలు వివరిస్తున్నారు. గత అక్టోబర్ వరకు నామమాత్రంగా కొనసాగిన పార్టీ కార్యక్రమాలు నియోజకవర్గంలో రామేశ్వరం, కిషన్‌నగర్, హాజీపల్లి, షాద్‌నగర్, ఎల్లికట్ట, మొగిలిగిద్ద, కొందుర్గు, లాల్‌పహాడ్ మీదుగా సాగిన వైఎస్ షర్మిలమ్మ పాదయాత్ర తరువాత ఆ పార్టీ నియోజకవర్గంలో క్రమంగా పుంజుకోవడం మొదలైంది. నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలమ్మ అప్పజెప్పిన కార్యక్రమాలను నియోజకవర్గంలో విజయవంతం చేయడంలో కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలో కేశంపేట, కొందుర్గు, చౌదరిగూడ, ఫరూఖ్‌నగర్, కొత్తూరు, నందిగామ ఇలా అన్ని మండలాల్లో పార్టీ నాయకులను, కార్యకర్తలను బలోపేతం చేస్తున్నాడు. పార్టీలో సామాన్య కార్యకర్తల నుంచి నాయకుల వరకు అందరిని ప్రతినిత్యం ప్రజల్లోకి పంపిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, పార్టీ సిద్దాంతాలు, వైఎస్ షర్మిలమ్మ చేపట్టబోయే పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్నారు. ముఖ్యంగా వైఎస్ షర్మిలమ్మ చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్ర నియోజకవర్గంలో దిగ్విజయం చేయడంలో ఎం.డి.ఇబ్రహీం ఎంతో కష్టపడటంతో పార్టీ అధిష్టానంలో, వైఎస్ షర్మిలమ్మ వద్ద మంచి మార్కులు సాధించాడు. ఇక అప్పటి నుంచి నేటి వరకు ఏదో ఒక కార్యక్రమాన్ని చేపడుతూ పార్టీని మరింత బలోపేతం చేయడంలో తీవ్రంగా శ్రమిస్తున్నాడు.

అధికార, ప్రతిపక్షా పార్టీలకు గట్టి సవాల్...
నియోజకవర్గంలో వైఎస్సార్ టీపీ పార్టీ చాప కింద నీరులా నిరంతరం ప్రజలతో మామేకమవుతుండటంతో అధికార, ప్రతిపక్షా పార్టీలకు గట్టి సవాల్‌గా మారే అవకాశం లేకపోలేదని పలువురు అంచనా వేస్తున్నారు. వైఎస్సార్ పార్టీ ఎదుగుదల ఇతర పార్టీల ఓటు బ్యాంక్ పై తీవ్ర ప్రభావం చూపించబోతుందని, ముమ్ముందు ఆపార్టీ నాయకులు చేసే కార్యక్రమాలతో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు వాపోతున్నారు. ఇప్పటికే వైఎస్ షర్మిలమ్మ నియోజకవర్గంలో పాదయాత్ర చేపట్టినప్పుడు తన ప్రసంగాలతో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో కార్యకర్త ల్లో జోష్ పెరిగింది. దీంతో అధిష్టానం ఏ కార్యక్ర మాన్ని తలపెట్టిన నియోజకవర్గంలో ఘన విజయం చేస్తున్నారు.

వైభవంగా లక్ష్మీనారాయణ స్వామి కల్యాణం

-హాజరైన ప్రజాప్రతినిధులు

తలకొండపల్లి ఏప్రిల్15, ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో కొలువైన శ్రీ లక్ష్మీదేవి సమేత లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణోత్సవం శనివారం కన్నుల పండుగగా అంగరంగ వైభవోపేతంగా జరిగింది. ఇక్కడ స్వామి వారికి ప్రతి ఏటా ఏప్రిల్ మాసంలో మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తుంటారు. ఈ బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తుల సౌకర్యార్థం విశాల వసతులు ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణాన్ని చదును చేసి చలువ పందిర్లు, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు, వివిధ రకాల పుష్పాలతో పచ్చటి తోరణాలతో అందంగా తీర్చిదిద్దారు. ఆలయ మండపంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఉత్సవ విగ్రహాలను పట్టువస్త్రాలతో అలంకరించారు. ఈ కళ్యాణంలో మంత్రోచ్చరణలతో మంగళవాయిద్యాలు, మేళ తాళాలు వేదమంత్రాలతో స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ కళ్యాణోత్సవానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్, జడ్పి కోఆప్షన్ సభ్యులు ముజీబుర్ రహేమాన్‌లు హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కళ్యాణాన్ని తిలకించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు వారిని ఆలయ మర్యాదలతో శాలువాలతో ఘనంగా

సత్కరించారు. ఈ కళ్యాణోత్సవానికి తలంబ్రాలతో పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించి స్వామివానిపి దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు బుసిరెడ్డి రఘు మారెడ్డి, మొగిలి శెట్టి జగన్‌ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో స్వామివారిని పల్లకి సేవ, బండ్లు తిప్పుట కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అంజన్ రెడ్డి, వెల్జాల్ ఎంపిటిసి అంబాజీ, మాజీ ఎంపిటిసి శ్రీనివాస మూర్తి, లక్ష్మారెడ్డి, రఘు, శేఖర్ రెడ్డి, శ్రీనివాసులు, లక్ష్మయ్య, సంతోష, యాదయ్య, వెంకటయ్య, మల్లేష్, మహేష్, శేఖర్, రాము , శేఖర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, పాండు, ఆంజనేయులు, శ్రీశైలం యాదవ్, పాండు ప్రసాద్, కుమార్, శేఖర్ రెడ్డి, లక్ష్మీనారాయణ , అంజయ్య, ఖాజా, రమేష్, తదితరులు ఉన్నారు.

కులమత విభేదాలు లేని సమాజం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

ఇస్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

-కాంగ్రెస్ మైనార్టీ నేత ఫయూం

శంషాబాద్ ఏప్రిల్15, ప్రభాతవార్త :
కులమత, విభేదాలు లేని సమాజం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని జాతీయ కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు ఏపి ఇంచార్జీ ఫయూం పేర్కొన్నారు. శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గ్రామ ఉప సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం నర్కుడ మైనార్టీలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఫయూంతో పాటు పిసిసి జనరల్ సెక్రెటరీ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....కులమత విభేదాలు లేని సమాజం కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేసిందని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను కులమాతల పేరుతో విడదీసి పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ప్రజలను విడదీసి పాలించే విధానాన్ని అవలంభిస్తున్నదని ఇది సమాజానికి మంచి కాదని సూచించారు. రాష్ట్రంలో కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడానికి ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని బలపరచాలని సూచించారు. శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్ యాదవ్ మాట్లాడుతూ...తెలంగాణలో ప్రజలు పాలు నీళ్ల వల్లే కలిసిమెలిసి జీవిస్తున్నారని కాని బీఆర్ఎస్ , బిజెపిలు తమ స్వార్థ రాజకీయం కోసం ప్రజల మధ్యన చిచ్చుపెట్టి లబ్ధి పొందుతున్నాయని అన్నారు. ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉన్నదని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాలెం శ్రీనివాస్ గౌడ్, జల్లపల్లి నరేందర్, పి సంజయ్ యాదవ్, గడ్డం మల్లేష్ యాదవ్, చిలకమర్రి మహేందర్, కోటేష్ గౌడ్, ధనుంజయ్, కాలేద్, ఫకుద్దీన్, అలీబేగ్, ముఖీద్ పటేల్, జాఫర్, కమ్రు, ఖలీల్, సలీం, అజీజ్, ఆసిఫ్, బాబర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక శ్రీమంతాలు

తలకొండపల్లి ఏప్రిల్15, ప్రభాతవార్త : తలకొండపల్లి మండల సమీపంలోని దేవకి గార్డెన్‌లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, మండల పరిషత్ , మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక శ్రీమంతాలు ఘనంగా నిర్వహించారు. జడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మంజుల దంపతులు, ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్, వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా జడ్పిటిసి వెంకటేష్ మాట్లాడుతూ....నిరుపేద విద్యార్థులు చదువులకు చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఆయన అన్నారు. సామూహిక శ్రీమంతాలు చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తన జీవతం పేద ప్రజల కోసమేని పేర్కొన్నారు. నియోజకవర్గంలో 38 హెల్త్ క్యాంప్‌లు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారినిలు, సూపర్‌వైజర్లు మమత, కవిత, తిరుమల, బాలమణి, పద్మ, సరళ, పార్వతి, అంగన్‌వాడీ టీచర్లు, సర్పంచ్ లలిత జ్యోతయ్య, కిష్టమ్మ, లక్ష్మణ్ నాయక్, ఎంపిటిసిలు జోగు రమేష్, అంబాజీ, మాజీ ఎంపిటిసి శ్రీనివాసమూర్తి, సింగిల్ విండో చైర్మన్ దేవుళ్ల నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వెంటనే కరువు భత్యం అమలు చేయాలి: అంజయ్య

ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న అంజయ్య

యాచారం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు వేసవి దృష్టా ప్రభుత్వాలు వెంటనే కరువు భత్యం అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని మొగుళ్లవంపు గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలకు కనీన మౌళిక సౌకర్యాలు కల్పించకుండా ప్రభుతా ్వలు కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. పని ప్రదేశంలో కూలీలకు టెంట్లు, మంచి నీరు సౌకర్యం కల్పించాలని, మెడికల్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. వేసవి నేపథ్యంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు కరువు భత్యం అమలు చేయడంతో పాటు ఉపాధి కూలీలకు పరికరాలు అందించాలని, మేట్‌లకు పారితోషికం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుష్ప, మంజుల, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

కెసిఆర్ సంక్షేమ పథకాలతో పల్లెలకు కొత్త శోభ

- కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్

గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీలు

షాద్‌నగర్, ఏప్రిల్ 15, (ప్రభాతవార్త) :
ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలతో పల్లెలకు కొత్త శోభ ఏర్పాడుతుందని, ప్రతి పల్లె అభివృద్ధి వైపు దూసుకుపోతుందని కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మంగళిగూడ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి ఎంపీపీ రవీందర్‌యాదవ్, జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డిలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రవీందర్‌యాదవ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రతి పల్లె అభివృద్ధి చేందాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి కేసీఆర్ తండాలను, చిన్న చిన్న గ్రామాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దారని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం, వాటి పరిపాలన సౌలాభ్యం కోసం నూతన ఏర్పాడ్డ ప్రతి గ్రామపంచాయతీలో నూతన భవనాలను ఏర్పాటు చేసుకునేలా నిధులు విడుదుల చేస్తున్నారని ఆయన వివరించారు. అందులో భాగంగానే మంగళిగూడ గ్రామానికి నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20లక్షల వ్యయంతో నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణం చేపట్టడానికి కృషి చేసిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు గ్రామ సర్పంచి, గ్రామస్థులు తదితరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి భట్టు ఇందిరమ్మ, ఎంపీడీఓ రవీచంద్ర కుమార్‌రెడ్డి, ఎంపీఓ నర్సింహులు, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్, పీఏసీఎస్ కొత్తపేట వైస్ ఛైర్మన్ అంజిరెడ్డి, ఉప సర్పంచి సరస్వతి, వార్డు సభ్యులు బాల్‌రెడ్డి, మంజుల, పెంటయ్య, శ్రీవాత్స, కోఆప్షన్ సభ్యుడు జమాల్‌ఖాన్, కొత్తపేట సర్పంచి నవీన్‌కుమార్, ఎంపీటీసీలు దిద్దెల లక్ష్మయ్యలక్ష్మమ్మ, మల్లేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైస్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

తలకొండపల్లి ఏప్రిల్15, ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ కూన రవికుమార్ మాతృమూర్తి అచ్చమ్మ శనివారం మృతి చెందింది. అచ్చమ్మ మృతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వెల్జాల్ చేరుకుని అచ్చమ్మ బౌతిక ఖాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుమారుడు యాదయ్యను పరామర్శించి ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ముజీబుర్ రహేమాన్, సర్పంచ్‌లు జోలం జయమ్మ, వెంకటయ్య, బీఆర్ఎస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, లింగం గౌడ్, స్థానిక ఎంపిటిసి అంబాజీ, ఉప సర్పంచ్, అజీజ్, నాయకులు కృష్ణయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- రోడ్లపై చెత్తను వేస్తే చర్యలు
- మున్సిపల్ కమిషనర్ శంకర్‌సింగ్

కాలనీలో పారిశుధ్య పనులను పరిశీలస్తున్న మున్సిపల్ కమిషనర్.

తాండూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తాండూరు మున్సిపల్ కమిషనర్ శంకర్‌సింగ్ తెలిపారు. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ బహిరంగంగా చెత్తను పారబొస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. శనివారం మున్సిపల్ కమిషనర్ శంకర్‌సింగ్, శానిటరి ఇన్‌స్పెక్టర్ ఉమేష్ కుమార్, మున్సిపల్ జవాన్‌లతో కలిసి పట్టణంలో పర్యటించారు. పట్టణంలోని సిసిఐ కాలనీలో పర్యటించిన కమిషనర్ పరిశుధ్య పనులను పరిశీలించారు. కాలనీలో రోడ్లపై చెత్తను వేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కానీలో ఆరుబయట చెత్తను పారబోసిన కిరాణ దుకాణాల నిర్వాహకులకు సుమరు రూ.2 వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణంలో వాణిజ్య వ్యాపారస్తులు, గృహిణులు చెత్తను రోడ్లపై ఆరుబయట పారవేస్తే జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. మున్సిపల్ వాహనాలకు మాత్రమే చెత్తను అందించాలని కమిషనర్ సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

బషీరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:
విద్యుత్ ఉప కేంద్రాలలో లైన్లు మరమ్మత్తులు నిర్వహిస్తున్నట్లు తాండూర్ డిఈఈ, ఓపి తెలిపారు. బషీరాబాద్, యాలాల మండలాల విద్యుత్ ఉప కేంద్రాలలో ఆదివారం ఉదయం 08గంటల నుండి మధ్యాహ్నం 03గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలదన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాలను అరికడదాం

బొల్లార్డ్స్‌ను ఏర్పాటు చేస్తున్న సీఐ

షాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :
రోడ్డు నిబంధనలు పాటించి, ప్రమాదాలను అరికడదామని షాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ గురువయ్యగౌడ్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని సీతారాంపూర్, ఆస్పల్లిగూడ, అంతారం, కుర్వగూడ, సర్దార్‌నగర్ గేట్ల వద్ద రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ చేవెళ్ల పోలీసులతో కలిసి షాద్‌నగర్-కంది రహదారిపై బొల్లార్డ్స్ ఏర్పాటు చేశారు. బొల్లార్డ్స్ ఏర్పాటుతో రహదా రులపై వేగంగా వస్తున్న వాహనాలను డ్రైవర్ వేగం తగ్గించి నడపడం వల్ల చాలా వరకు ప్రమాదాల నివారించవచ్చు అన్నారు. సాధారణంగా గేట్లు, చౌరస్తా, యూటర్న్‌ల వద్ద వాహనాలు వేగంగా వస్తూ ఉండటంతో మలుపు తిరుగుతున్న వాహనాలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున బొల్లార్డ్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కొత్తూర్‌లో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రంజాన్ తోఫా పంపిణీ

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

కొత్తూర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :
కొత్తూర్ మండల కేం ద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమ